నమస్తే తెలంగాణ
హైదరాబాద్, శనివారం 27 జనవరి 2024
SATURDAY, JANUARY 27, 2024


భువనగిరి కలెక్టరేట్ : కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కలెక్టర్ హనుమంతు కె జెండగే


భువనగిరి అర్బన్ : బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి


యాదగిరిగుట్ట : వంగపల్లి పీఏసీఎస్ కార్యాలయం వద్ద రిపబ్లిక్ డే వేడుకలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి


భువనగిరి కలెక్టరేట్ : జిల్లా పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి

# మువ్వన్నెల రెపరెపలు

జిల్లావ్యాప్తంగా శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ హనుమంతు కె జెండగే, జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈఓ సీహెచ్ కృష్ణారెడ్డి, యాదగిరిగుట్ట మండలంలో వంగపల్లి పీఏసీఎస్ కార్యాలయంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. అదేవిధంగా ఆయా కార్యాలయాల్లో వివిధ శాఖల అధికారులు జెండాలను ఆవిష్కరించారు. పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థులు జాతీయ నాయకులు వేషధారణల్లో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

– నమస్తే తెలంగాణ, న్యూస్ నెట్‌వర్క్


చౌటుప్పల్ : ఆర్డీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ జగన్నాథరావు


చౌటుప్పల్ : ఏసీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఏసీపీ మొగులయ్య


యాదగిరిగుట్ట : దేవస్థానం ఆలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఈఓ రామకృష్ణారావు


చౌటుప్పల్ : మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కమిషనర్ భాస్కర్‌రెడ్డి


ఆత్మకూరు(ఎం) : మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


బొమ్మలరామారం : జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ సరిత



యాదగిరిగుట్ట : ఆలేరు మండలం కొలనుపాకలో..


మోత్కూరు : మండల పరిషత్ కార్యాలయంలో..


వలిగొండ : తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న తాసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు


గుండాల : తాసిల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తాసిల్దార్ జలకుమారి


రామన్నపేట తాసిల్దార్ కార్యాలయంలో..


బొమ్మలరామారం : జాతీయ జెండా ఎగురవేస్తున్న తాసిల్దార్ శ్రీనివాస్‌రావు


మోటకొండూర్ : మండల కేంద్రంలోని జాతీయ జెండాకు వందనం చేస్తున్న తాసిల్దార్ శాంతిలాల్


రాజాపేట : జాలలో జెండాకు వందన చేస్తున్న సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింహులు


చౌటుప్పల్ రూరల్ : నేలపట్లలో గ్రామంలో..


బీబీనగర్ : గ్రామ పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్


సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ అంగన్‌వాడీ కేంద్రంలో గణతంత్ర వేడుకలో పాల్గొన్న చిన్నారులు


బీబీనగర్ : పీఏసీఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి


భువనగిరి సిటీ : పట్టణంలోని పద్మశాలి సంఘం కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు


బీబీనగర్ : బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాసులు


తుర్కపల్లి : బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి


అడ్డగూడూరు : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న పార్టీ నాయకులు

## అనుమతి లేకుండా ఇసుక ఎత్తితే ఉరేసినట్లే

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు
- మిషన్ భగీరథ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన


చిన్నపడిశాల వద్ద మిషన్ భగీరథ ట్యాంకు పనులకు శంకుస్థాపన చేస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

అడ్డగూడూరు, జనవరి 26 : తన అనుమతి లేకుండా నియోజకవర్గంలో ఆయా గ్రామాల నుంచి లారీలకు ఇసుకను ఎత్తితే తనకు ఉరి వేసిన తర్వాతే జరుగాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నపడిశాల, జానకీపురం గ్రామాల్లో రూ.34 లక్షలతో మిషన్ భగీరథ కింద మంజూరైన నీటి ట్యాంకుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. పేదల ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ అనుమతితో ఇసుక తీసుకెళ్లేందుకు అభ్యంతరం లేదన్నారు. రైతులకు సాగునీటి అవసరాల కోసం ఉపయోగపడే బిక్కేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా లారీలకు ఎత్తి రవాణా చేయడంతో ఈ ప్రాంతం ఏడారిగా మారే ప్రమాదం ఉన్నట్లు తెలిపారు. అలాగే మండలంలోని చౌళ్లరామారం నుంచి జానకీపురం, చౌళ్లరామారం నుంచి మానాయికుంట వరకు డబుల్ బీటీ రోడ్డు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, ఎంపీడీఓ చంద్రమౌళి, సింగిల్ విండో డైరెక్టర్ నిరంజన్‌రెడ్డి, సర్పంచులు కొప్పుల సోమిరెడ్డి, మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ మొర్రి యాదమ్మ పీఆర్ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ సమ్మెను జయప్రదం చేయాలి

- సంయుక్త కిసాన్‌మోర్చా జిల్లా కన్వీనర్ రాజయ్య



బైక్, ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న రైతులు, ప్రజా సంఘాల నాయకులు

భువనగిరి అర్బన్, జనవరి 26 : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ సమ్మెను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్‌మోర్చా జిల్లా కన్వీనర్ కొల్లూరి రాజయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి పట్టణంలో ట్రాక్టర్స్, బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు. రైతుల మెడకు ఉరితాడు బిగించేలా రైతు వ్యతిరేక నల్ల చట్టాలను అమలుకు యత్నిస్తుందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా బడ్జెట్‌ను తగ్గించిదన్నారు. 10 సంవత్సరాలు గడిచిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచుతూ పేదలపై భారం మోపుతుందన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా కిసాన్ సభ జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్, రైతు సంఘం జిల్లా నాయకుడు బట్టు రామచంద్రయ్య, రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కెవిడి ఉప్పలయ్య, జిల్లా అధ్యక్షుడు కళ్లెం అడివయ్య, చిరబోయిన రాజయ్య, కొండమడుగు నరసింహ, ఎండీ ఇమ్రాన్, కల్లూరి మల్లేశం, కాశపాక దయాకర్, ఉప్పల కొమరయ్య, దాసరి పాండు, చెక్క వెంకటేశ్, ఏశాల అశోక్, మాయ కృష్ణ, నేరేడు స్వామి, తెడ్డు ఆంజనేయులు, జక్క దయాకర్‌రెడ్డి, దాసరి లక్ష్మయ్య, సామల శోభన్‌బాబు, గణబోయిన వెంకటేశ్, సామల భాస్కర్ పాల్గొన్నారు.

### రసాయన వ్యర్థాల ట్యాంకర్ పట్టివేత

భూదాన్‌పోచంపల్లి, జనవరి 26 : రసాయన వ్యర్థాలను నీటిలో కలుపుతున్న ట్యాంకర్‌ను గురువారం అర్ధరాత్రి భూదాన్‌పోచంపల్లి శివారులో పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన తానం సంపత్‌రెడ్డి కెమికల్ వ్యర్థాలను లారీ టాంకర్‌లో తీసుకొచ్చి మండల శివారులోని ఆర్కే గుట్టల సమీపంలో మూసీ నది కలిపేందుకు ప్రయత్నిస్తున్నాడు. పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా దుర్వాసన వస్తుండడంతో తనిఖీ చేయడగా ట్యాంకర్‌ను పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రంరెడ్డి తెలిపారు.

### 'హిట్ అండ్ రన్' చట్టాన్ని రద్దు చేయాలి : మధు

భూదాన్‌పోచంపల్లి, జనవరి 26 : రవాణా రంగ డ్రైవర్లను కఠినంగా శిక్షించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పిల్లాయిపల్లిలో సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో అభ్యంతరాలు తెలియజేసిన పట్టించుకోకుండా బిల్లును తీసుకొచ్చిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్లకు పూట గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాగిళ్ల బాలయ్య, యాదయ్య, సత్తయ్య, శ్రీను, వెంకటయ్య, లింగస్వామి, వెంకటేశ్ పాల్గొన్నారు.

### నేడు పోచంపల్లిలో ఎమ్మెల్యే కుంభం పర్యటన

భూదాన్‌పోచంపల్లి, జనవరి 26 : మండలంలోని జగత్‌పల్లి, పెద్దగూడెం, గౌసకొండ గ్రామాల్లో శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పర్యటించనున్నట్లు ఎంపీడీఓ బాలశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన గ్రామపంచాయతీ భవనం, ధోతి గూడెంలో కమ్యూనిటీ భవనాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా యాదాద్రి భువనగిరి జిల్లా, రాజాపేట మండలం, చల్లూరు గ్రామమునకు చెందిన సర్వే నెం.322 పై కోర్టు కేసులు ఉన్నవి.

1) భువనగిరి కోర్టులో OS No.17 of 2020
2) భువనగిరి కోర్టులో OS No.18 of 2020

మరియు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నది, ధరణిలో ఈ సర్వే నెం.322 నిషేధిత భూముల జాబితాలో ఉన్నది. కావున ఈ సర్వే నెంబరులో ఇండ్ల ప్లాట్లు కొనుగోలు మరియు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సర్వే నెం.322 చల్లూరు గ్రామము, రాజాపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లాలో, SALVO EXPLOSIVES and CHEMICALS PVT LTD వారు DTCP నుండి TLP No.14/2023/H తీసుకున్నారు. ఈ TLP Number Telangana High Courtలో WRIT Petition No.24131 of 2023 వివాదములో ఉన్నది మరియు ఈ సర్వే నెం.322 ధరణిలో నిషేదిత జాబితాలో ఉన్నది. కావున ఈ TLP నుండి ఇండ్ల ప్లాట్లు కొనుగోలు/ మరియు ఎటువంటి లావాదేవీలు జరుపవద్దు అని యావత్తు ప్రజానీకానికి తెలియజేయుచున్నాము.

M.PRATHEEK REDDY
High Court Advocate, Jubilee Hills, Hyderabad. Ph : 9666399930